# తెలంగాణ ప్రభుత్వము

## పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ

## విభాగాల వారిగా ప్రగతి నివేదిక

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | విభాగము పేరు | పేజీ నంబరు |
|---|---|---|
| 1 | పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ | 1 –6 |
| 2 | పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగము | 7 –8 |
| 3 | మిషన్ భగీరథ | 9–11 |
| 4 | గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ | 12–17 |
| 5. | స్త్రీనిధి క్రెడిట్ కో–ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ | 18–19 |
| 5 | తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ | 20 |
| 6 | స్వామీ రామానంద తీర్థ గ్రామీణ సంస్థ | 21–25 |
| 7 | సామాజిక తనిఖీ జవాబుదారీతనం మరియు పారదర్శికత సంస్థ | 26 |

## పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ

**పంచాయతీ రాజ్:** గ్రామాలలో పరిశుభ్రత మరియు పచ్చదనంతో పాటు జీవనోపాధి అవకాశాలను పెంపొందించడం ద్వారా గ్రామాల్లో నివసించే ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలలో అమలు చేయబడింది. ఇప్పటివరకు రెండు విడతలలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడమైనది.



స్వచ్ఛదనం-పచ్చదనం-శుభ్రత-బద్దు తాండ గ్రామపంచాయతీ, తుర్కపల్లి మండల, యాదాద్రి భువనగిరి జిల్లా

అన్ని రోడ్లు, డ్రెయిన్లు, ప్రభుత్వ సంస్థలు శుభ్రం చేయడంతో పాటు ఫాగింగ్, యాంటీ లార్వా రసాయనాలు పిచికారీ చేయడం, శుక్రవారం డ్రైడేగా పాటించడం వంటి కార్యక్రమాలతో పాటు దోమల నివారణ చర్యలు చేపట్టారు. అన్ని త్రాగునీటి వనరులను కూడా శుభ్రం చేశారు.



స్వచ్ఛదనం-పచ్చదనం-శుభ్రత-యాద్‌గారి పల్లి జి.పి. మిర్యాలగూడ మండలం, నల్గొండ జిల్లా.

ఈ కార్యక్రమంలో ఇంటింటికి 2,60,21,000 మొక్కలను రాష్ట్రములోని అన్ని గ్రామాలలో పంపిణి చేసి నాటించడమైనది. ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరిచేందుకు స్వచ్ఛదనం-పచ్చదనం రెండో రౌండ్‌లో 1,84,650 మంది మల్టీపర్పస్ కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యకలాపాలన్నీ గ్రామ పంచాయతీలలో నిరంతర ప్రాతిపదికన కొనసాగుతాయి.



ఇంటింటికి మొక్కల పంపిణి - దౌడపల్లి - సూరారం గ్రామపంచాయతీ, లక్షెట్టి పేట మండలం, మంచిర్యాల జిల్లా



స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న సి.ఆర్.డి. అధికారులు, అబ్దుల్లాపూర్‌మెట్ గ్రా.ప. & మం, రంగారెడ్డి జిల్లా

MGNREGS: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) గ్రామీణ ప్రాంతాలలో జీవన భద్రతను పెంపొందించడానికి, ప్రతి కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజులు వేతనముతో కూడిన పనిని, నైపుణ్యంలేని పనులను చేయడానికి సంసిద్ధంగా ఉన్న ప్రతి వయోజన సభ్యునికి కల్పించడం ద్వారా ఉత్పాదకతను పెంచే మరియు సుస్థిరమైన ఆస్తులను సృష్టించడం లక్ష్యంగా అమలు చేయబడుతుంది.

**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS)** 32 జిల్లాలలోని 540 గ్రామీణ మండలాలలోని 12,769 గ్రామపంచాయతీలలో అమలులో ఉంది. 25.4 లక్షల కుటుంబాలకు చెందిన 40.1 లక్షల ఉపాధి కూలీలకు ఉపాధి పనులు కల్పించడమైనది. ఈ కాలంలో 13.67 కోట్ల పనిదినాలు గ్రామీణ కుటుంబాలకు కల్పించడమైనది మరియు రూ. 2835.37 కోట్ల కూలీ మొత్తమును ఉపాధి కూలీల ఖాతాలకు నేరుగా చెల్లించబడింది.



గ్రామ పంచాయతీ భవనం – క్యాతన్ పల్లి గ్రామపంచాయతీ, దామరగిద్ద మండలం, నారాయణపేట

ఇంకా సిమెంట్ కాంక్రీట్ (CC) రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు వంటి మెటీరియల్ తో కూడిన పనుల నిర్వహణకు రూ.746.55 కోట్లు ఖర్చు చేయడమైనది.

ఈ కాలంలో, రాష్ట్రవ్యాప్తంగా 26,231 చెరువులల్లో పూడికతీత మరియు పునరుద్ధరణ పనులు చేపట్టబడ్డాయి, ఈ పని ద్వారా చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు రూ.846 కోట్లు ఖర్చు చేయబడ్డాయి. అదే విధంగా, ఫీల్డ్ మరియు ఫీడర్ చానల్స్ యొక్క పూడికతీతకు సంబంధించిన 52,097 పనులు చేపట్టబడ్డాయి, ఇందుకుగాను రూ. 460 కోట్లు ఖర్చు చేయబడ్డాయి, ఇవి ఫీడర్ చానల్స్ ద్వారా చెరువులకు నీటి సరఫరాను మరియు



సిమెంట్ కాంక్రీట్ రోడ్డు – ఎన్ కూర్ మండలం, ఖమ్మం జిల్లా ,

ఫీల్డ్ చానల్స్ ద్వారా చెరువుకు చివరలో ఉన్న లబ్ధిదారులకు (టెయిల్-ఎండ్ లబ్ధిదారులు) నీటి పారుదలను మెరుగుపరిచేందుకు చేపట్టడమైనది.

నీటి సంరక్షణ కోసం, గ్రామాల్లో ఊటకుంటలు, ఖండిత కందకాలు వంటి 16,361 పనులు చేపట్టబడ్డాయి, ఇందుకు గాను రూ. 289.4 కోట్లు ఖర్చు చేయడమైనది. అదేవిధంగా, జీవనోపాధులను పునరుద్ధరించడానికి 61,643 పనుల ద్వారా రూ. 282.2 కోట్లు ఖర్చు చేసి నిస్సహాయత కుటుంబాలు,ఎస్.సి.,ఎస్. టి (Vulnerable, SC, ST) లు మరియు చిన్న మరియు సన్నకారు రైతుల భూమి అభివృద్ధి పనులు చేపట్టబడ్డాయి.



ఫారం పాండ్ (పొలములో), చెరుకుపల్లి గ్రామపంచాయతీ, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా

గ్రామీణ ప్రాంతాలలో CC రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు మరియు ఆంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలను మౌలిక సదుపాయాలు పెంపొందించడానికి గ్రామాల్లో అమలు చేయడమైనది, ఇవి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు అందించడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు దోహదపడతాయి. రూ.487.3 కోట్లు ఖర్చు చేసి 71,580 రోడ్లు వ్యవసాయ భూములకు (పొలం బాటలు) మరియు ఆవాస ప్రాంతాలకు అనుసంధానిస్తూ మట్టి మరియు సిమెంట్ కాంక్రీట్ (CC) రోడ్లు నిర్మాణం చేయబడ్డాయి. అలాగే, 129 కోట్ల ఖర్చుతో 13,310 భవనాలు నిర్మించడమైనది. గ్రామీణ పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు రూ. 62.6 కోట్ల ఖర్చుతో 43,075 ఇంకుడు గుంతల (Soakpits) వంటి నిర్మాణాలు చేపట్టడమైనది.



Eetha plantation- Siddipet dist Raipole Mandal Anajipoor GP

**వన మహోత్సవం కార్యక్రమం:**

ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమాన్ని 2024-25 సంవత్సరంలో ప్రారంభించింది, ఇది రాష్ట్రంలో గ్రీన్ కవర్‌ను పెంచడానికి పండ్ల తోటల పెంపకం, ఈత మరియు తాటి వంటి ఇతర మొక్కల ద్వారా జీవనాధారాన్ని పెంపొందించడానికి ఉద్దేశించబడింది. ఈ కార్యక్రమం

కింద, వచ్చే ఏడాది మొక్కల పెంపకం సీజన్ కోసం గ్రామపంచాయతీ యొక్క అవసరాల మేరకు నర్సరీలలో మొక్కలు పెంచబడుతున్నాయి, అలాగే గ్రామంలో వివిధ వ్యక్తిగత మరియు ప్రభుత్వ (సామూహిక) మొక్కల పెంపకం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.

ఈ సంవత్సరం, ప్రభుత్వం PR&RD శాఖ ద్వారా 6.55 కోట్ల మొక్కలను నాటడానికి లక్ష్యంగా పెట్టుకోగా, 6.99 కోట్ల మొక్కలు నాటడమైనది, అనగా 107% ప్రగతిని సాధించడమైనది. MGNREGS కింద. వివిధ ప్రదేశాలలో ప్లాంటేషన్లు (మొక్కలను) చేపట్టబడ్డాయి, అవి: కమ్యూనిటి/ప్రభుత్వ స్థలాలలో ప్లాంటేషన్లు, ప్రభుత్వ సంస్థల యొక్క భూములలో ప్లాంటేషన్లు, చెరువు గట్లపైన ప్లాంటేషన్లు, రోడ్డు కిరువైపుల అవెన్యూ ప్లాంటేషన్లు, చెరువు శిఖం ప్రాంతములో ప్లాంటేషన్లు, కాలువ గట్లపై ప్లాంటేషన్లు, హరిత వనాలు (నాన్-బెనిఫిషరీ కేటగిరీ లో). అలాగే, రైతుల వ్యక్తిగత భూములలో ప్లాంటేషన్ల కేటగిరీలో పండ్ల తోటల పెంపకం (మామిడి, నిమ్మ మొదలైనవి) క్రింద, చెరువు గట్ల వెంట ప్లాంటేషన్లు, బ్లాక్ ప్లాంటేషన్లు, పల్ప్ వుడ్ ప్లాంటేషన్లు, ఈత వనాల ప్లాంటేషన్లు, మాలబార్ వేప ప్లాంటేషన్లు, మల్బరీ తోట ప్లాంటేషన్ల కోసం మొక్కలు నాటడమైనది.



మునగ చెట్ల పెంపకం- పుటాని తండా గ్రామపంచాయతి, రఘునాధపాలెం, ఖమ్మం జిల్లా

**MGNREGS లో పండ్ల తోటల పెంపకం:**

జీవన భద్రతను నిర్ధారించడానికి మరియు నిస్సహాయత కుటుంబాలకు, ముఖ్యంగా SC,ST, చిన్న మరియు సన్నకారు రైతులకు సుస్థిర ఆదాయ వనరులు కల్పించడానికి, MGNREGS కింద పండ్ల తోటల పెంపకం ప్లాంటేషన్ల పెంపకం కార్యక్రమం అమలులో ఉంది, దీనిలో ఉత్పాదకతను, ఆస్తులను సృష్టించడం ద్వారా ఆదాయం కల్పించబడుతుంది. లబ్ధిదారుల (బెనిఫిషియరీలకు) విభాగం క్రింద వివిధ కార్యకలాపాలకు సహకారం అందించడం జరుగుతుంది, అవి: మట్టి నమూనా సేకరణ ఛార్జీలు, గుంతలు త్రవ్వడం కోసం ఖర్చు, మొక్కలు నాటడం కొరకు, మొక్కల కొనుగోలుకు ఖర్చు, పంట సంరక్షణ కోసం అవసరమైన ఇన్‌పుట్స్ ఖర్చు మరియు మొక్కల పెంపకం కోసం నిర్వహణ ఖర్చులు. ఈ అన్ని కార్యక్రమాలకు గాను లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది.



డ్రాగన్ పండ్ల తోట: పొడుగుర్తి గ్రామపంచాయతీ, పూడూరు మండల, వికారాబాద్ జిల్లా

నిరంతరం పండ్లను ఇచ్చే పండ్ల తోటల పెంపకం వంటి పంటలు, ఉదా: మామిడి, నిమ్మ, బత్తాయి, సీతాఫలం, జామ, డ్రాగన్ ఫ్రూట్, సపోటా, కాజు, పామ్ ఆయిల్, తాటి, కరోండా, ఆపిల్ బెర్, దానిమ్మ వంటి పండ్ల తోటలు, మరియు మునగ వంటి ఔషద గుణాల మొక్కలను లబ్ధిదారుల (బెనిఫిషరీల) అవసరాలకు అనుగుణంగా భూముల్లో నాటడమైనది. 2024-25 సంవత్సరంలో 13,063 ఎకరాల పండ్ల మొక్కలను నాటడమైనది, దీనివల్ల 7,306 చిన్న మరియు సన్నకారు రైతులు లాభపడడమైనది.



చిన్న నీటి ఊట కుంట, వర్ని ప్రాజెక్టు, మల్లారం %వీఔ%, నిజామాబాద్ జిల్లా

PMKSY-Watershed Development Component: భూమి వనరుల శాఖ (DoLR), గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ (MoRD), భారత ప్రభుత్వం ద్వారా తెలంగాణ కు 35 వాటర్షెడ్ అభివృద్ధి ప్రాజెక్టులను మంజూరు చేయడమైనది, ఇవి 1,46,686 హెక్టార్ల విస్తీర్ణంలో మొత్తం రూ. 368.07 కోట్ల వ్యయం తో 21 జిల్లాలలోని 248 గ్రామపంచాయతీలలో ఈ పథకమును అమలు చేయడమవుతుంది.



చెక్ డ్యామ్ - యెల్లాపల్లి గ్రామపంచాయతి, అల్లిపూర్, సిద్దిపేట జిల్లా

ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం ప్రకారం, సైన్స్ ఆధారిత దృష్టి కోణంతో మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయ ఉత్పత్తి మరియు ఉత్పాదకత పెంచడం కోసం, ఆదాయాలను పెంచడం కోసం మరియు గ్రామీణ ప్రాంతాలలోని అత్యంత పేద వర్గాల జీవనాధార భద్రతను పెంపొందించడానికి, సమగ్రంగా నిర్వహణను అమలు చేయడం జరుగుతుంది.

505 నీటి సంరక్షణ, భూమి అభివృద్ధి మరియు తేమ సంరక్షణ (SMC) కార్యక్రమాలు రూ. 10.87 కోట్ల ఖర్చుతో నిర్మించబడ్డాయి. 1,789 హెక్టార్ల భూమిని ఉత్పత్తికరమైన నీటి సాగు కొరకు మార్చడమైనది, ఇందువలన 2,082 మంది రైతులకు లాభం చేకూర్చబడింది.



రాతి కట్టల డ్యామ్ నిర్మాణం

## స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) సాధించిన లక్షాలు

i) రూ. 20.99 కోట్ల మరుగుదొడ్ల నిర్మించుకొన్నందుకు 18,812 లబ్ధిదారులకు ప్రోత్సాహకంగా విడుదలచేయటం జరిగింది.

ii) స్వచ్ఛదనం – పచ్చదనంలో భాగంగా 1,56,76,586 మంది ప్రజలు సామూహిక పరిశుభ్రత కార్యక్రమాలలో (శ్రమదానం, ఇంటి–ఇంటి అవహగాహన, గ్రామ సభలు మొదలైనవి) పాల్గొన్నారు.

iii) రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్య కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించటం జరిగింది మరియు 1,84,650 మంది లబ్ధిపొందారు.



గౌరవ మంత్రివర్యులు, పంచాయతి రాజ్, గ్రామీణ అభివృది, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ గారు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.





గౌరవ మంత్రివర్యులు, పంచాయతి రాజ్, గ్రామీణ అభివృది, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ గారు సామూహిక పరిశుభ్రత కార్యక్రమాలలో పాల్గొన్నారు





గౌరవ మంత్రివర్యులు, పంచాయతి రాజ్, గ్రామీణ అభివృది, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ గారు పారిశుధ్య కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులకోసం నిర్వహించిన ఆరోగ్య శిబిరాలలో పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగము

మన ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, ఈ క్రింద పేర్కొన్న వివిధ రకాల పనులు చేపట్టడం ద్వారా గణనీయమైన ప్రగతి సాధించబడింది.

ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన (PMGSY): గత కొన్ని సంవత్సరాలుగా, పూర్తిచేసిన పనులకు బిల్లులు రాకపోవడంవల్ల కాంట్రాక్టర్లు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మన నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ. 347.64 కోట్లను పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం విడుదలచేయడం జరిగింది. ఫలితంగా, చాలా రోజులుగా ఆగిపోయిన పనులను మళ్లీ ప్రగతిలోకి తీసుకొని రావటం జరిగింది.

ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (PM-JANMAN): ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద, ప్రధాన ప్రజా సమాజం నుండి దూరంగా నివసించే ఆదివాసీలను అనుసంధానం చేయాలనేఉద్దేశంతో, అంతరించిపోతున్న గిరిజన తెగల (PVTG) కుసంబందించిన 28 ఆవాసాలను కలుపుతూ 25 రోడ్లను రూ. 66.85కోట్లతో 66.98 కిలోమీటర్ల పొడవు రోడ్ల కొరకు పనులు మంజూరు చేయబడ్డాయి. ఈ పనులు త్వరలో ప్రారంభంకానున్నాయి.

గ్రామీణ రోడ్ల నిర్మాణం (Construction of Rural Roads): గ్రామీణ రహదారుల మెరుగుదల మరియు కొత్త గ్రామీణ రహదారుల నిర్మాణ కార్యక్రమం కింద చేపట్టి గత ప్రభుత్వం ప్రారంభించని 417 పనులను 813.74 కిలో మీటర్లు రూ. 688.64 కోట్ల అంచనావ్యయంతో చేపట్టడానికి అనుమతి ఇచ్చింది మరియు 931 కొత్తపనులను 1983.36 కిలోమీటర్లు రూ. 2220.53 కోట్ల అంచనావ్యయంతో పరిపాలనా అనుమతి ఇవ్వబడింది. డిసెంబర్ 2023 నుండి ఇప్పటివరకురూ. 119.32 కోట్లుఖర్చు చేయబడ్డాయి. CRI గ్రాంట్ క్రింద ఉన్నమొత్తం ప్రోగ్రాం విలువరూ. 3789.63 కోట్లు.

గ్రామీణ రోడ్ల నిర్వహణ (Maintenance of Rural Roads): గ్రామీణ రహదారుల నిర్వహణ MRR గ్రాంటు కింద చేపట్టబడింది. గత ప్రభుత్వం ప్రారంభించని 194 పనులను 510.85 కిలోమీటర్లు రూ. 190.01 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించడానికి అనుమతి ఇచ్చింది మరియు 119 కొత్త పనులకు 367.31 కిలోమీటర్ల పొడవుతో రూ. 181.94 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలనా అనుమతి ఇచ్చింది. డిసెంబర్ 2023 నుండి ఇప్పటి వరకు దాదాపు రూ. 90.88 కోట్లు ఖర్చు చేయబడ్డాయి. MRR కింద మొత్తం ప్రోగ్రాం విలువ రూ. 1879.57 కోట్లు.

ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న రోడ్ల మరమత్తు (Flood Damage Repaires): ప్రకృతి వైపరీత్యాలవల్ల దెబ్బతిన్న గ్రామీణ రహదారుల మరమ్మతులకు ప్రాధాన్యమివ్వడం లక్ష్యంగా, FDR గ్రాంటు కింద అన్నిపనులను (728 పనులు, అంచనా వ్యయం రూ. 544.83 కోట్లతో) ప్రారంభించి పూర్తిచేయాలని ఆదేశాలు జారీచేయబడ్డాయి. ఈ పనులన్నీ ప్రస్తుతం ప్రగతిలో ఉన్నాయి. ఇటీవల వరదల వల్ల జరిగిన నష్టాల తాత్కాలిక మరమ్మతులకు రూ.25.00కోట్లు మంజూరు చేయబడ్డాయి. శాశ్వత స్థాయిలో ఇట్టి పనులను మరమ్మత్తు చేయుటకు సంబంధించిన ప్రతిపాదనల అనుమతి కూడా ప్రతిపాదనలో ఉంది.

సమ్మక్క సారక్క జాతర పనులు (Sammakka Sarakka Jatara Works): తెలంగాణ రాష్ట్రంలో దక్షిణ కుంభమేళాగా ప్రసిద్ధిపొందిన మేడారం జాతరను సందర్శించే భక్తుల సౌకర్యార్థం, దేవాలయ పరిసరప్రాంత అభివృద్ధికోసం రూ.15.45 కోట్ల వ్యయంతో 157 పనులను ఫిబ్రవరిలో విజయవంతంగా చేపట్టి పూర్తి చేయటం జరిగింది. ఈ పనులు కొత్త ప్రభుత్వం ఏర్పడిన కొద్దికాలానికే విజయవంతంగా చేపట్టబడ్డాయి.

జిల్లామహిళా సమాఖ్య బిల్డింగ్స్: సామాజిక మరియు ఆర్థికంగా వెనుకబడిన మహిళలను ప్రత్యేకంగా లక్ష్యం చేసుకుని గ్రామీణ ప్రాంతాలలో మహిళల విద్య మరియు సాధికారత కోసం మహిళా సమాఖ్య కార్యక్రమం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం కింద, తెలంగాణ రాష్ట్రంలోని నూతనంగా ఏర్పడిన జిల్లాల ప్రధాన కార్యాలయాలలో 22 ప్రదేశాలలో జిల్లామహిళా సమాఖ్య భవనాలు ప్రతిపాదించబడ్డాయి, వీటిలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (SERP) కార్యకలాపాలను నిర్వహించడం ద్వారా స్వయం సహాయక సంఘాలకు లాభం చేకూరుతుంది.

మహిళా శక్తి పథకం కింద నైట్ బజార్ నిర్మాణం (Night Bazar under Mahila Shakthi Scheme):హైదరాబాద్లోనిశిల్పారామం – హైటెక్ సిటీ పక్కన మహిళాశక్తి పథకం కింద నైట్ బజార్ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.900 లక్షలు మంజూరు చేసింది. ఈ ప్రతిపాదన యొక్క ప్రధాన లక్ష్యం గ్రామీణ స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను విక్రయించడానికి ఒక సాధారణ వేదికను సృష్టించడం, తద్వారా గ్రామీణ పేదరిక నిర్మూలన కింద గ్రామాలలోని గ్రామీణ స్వయం సహాయక సంఘాల కుటుంబాలలోని సభ్యుల యొక్క జీవితాలను మెరుగు పరచడం ఉద్దేశ్యంగా ఈ నైట్ బజార్ను తేదీ: 05.12.2024 న గౌరవనీయ ముఖ్యమంత్రి గారిచే ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

## మిషన్ భగీరథ శాఖ విజయాలు

2024 వేసవిలో విజయవంతంగా మంచినీటి సరఫరా, నిర్వహణ

i) తీవ్రమైన వేసవి ఉష్ణోగ్రతలు , వడగాల్పులను ముందుగానే ఊహించి 2024 ఫిబ్రవరిలోనే అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడమైనది. ఫలితంగా వేసవిలో తాగునీటి లభ్యతకు సంబంధించిన క్లిష్టత పూర్తిగా తగ్గింది. కీలకమైన తాగునీటి వనరులను ముందుగానే గుర్తించి, ఆయా రిజర్వాయర్లలో నీటి మట్టాలను ప్రతీ రోజూ పర్యవేక్షించి, తదనుగుణంగా జలాశయాలకు నీటిని విడుదల చేసి అత్యవసర ఏర్పాట్లు కూడా చేయడం వల్ల వేసవిలో తాగునీటి ఎద్దడిని పూర్తిగా నివారించగలిగాము.

ii) మా ప్రభుత్వ అభ్యర్థనతో , కర్ణాటక ప్రభుత్వం నారాయణపూర్ డ్యాం నుంచి జూరాల జలాశయానికి 2 టీఎంసీల నీటిని విడుదల చేసింది.

iii) గత ప్రభుత్వం, ఇంట్రా విలేజి ఆపరేషన్ & మెయింటెనన్స్ (ఓ అండ్ ఎం) విధానాన్ని ఖరారు చేయకపోవడం వల్ల, గ్రామాలలోని చేతి పంపులు, సింగిల్ ఫేజ్ మోటర్లు, పిడబ్ల్యుఎస్ పథకం పంపుసెట్లు, బావులు వంటి మౌలిక సదుపాయాలకు దశాబ్దకాలంగా మరమ్మతులు చేపట్టబడలేదు మరియు నిరుపయోగంగా ఉంచబడ్డాయి. ప్రస్తుత ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో ఇంట్రా విలేజ్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ను మొత్తం గ్రామ పంచాయతీల పరిధిలోకి తీసుకువచ్చింది. తదనుగుణంగా ప్రస్తుతమున్న గ్రామీణ మంచినీటి మౌలిక సదుపాయాలకు రిపేర్లు చేసి 64218 చేతి పంపులు, 45882 సింగిల్ ఫేజ్ మోటార్లు మరియు 32517 పిడబ్ల్యుఎస్ స్కీం మోటార్లు ప్రజలకు ఉపయుక్తంలోకి తీసుకురాబడ్డాయి.

iv) వేసవిలో తాగునీటి అవసరాలకు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్, కంటింజెంట్ గ్రాంట్, గ్రామపంచాయతి నిధుల కింద రూ. 213.85 కోట్ల విలువైన పనులు మంజూరుచేసి వేసవిని విజయవంతంగా ఎదుర్కోవడం జరిగినది. ప్రతి సబ్ డివిజన్ కు (మొత్తం 108 సబ్ డివిజన్లు) 3 స్పేర్ పంపుసెట్లు (5 HP, 3HP, 1HP) సమకూర్చి , తద్వారా ఒక్క రోజు కూడా తాగునీటి సరఫరాపై ప్రభావం పడకుండా చర్యలు తీసుకున్నాము.



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలోని చేతి పంపు మరమ్మతులు



మంథని మండలం విలోచవరం గ్రామంలో చేతి పంపు మరమ్మతు



ఇబ్రహీంపట్నం మండలం చర్లపేటగూడ వద్ద మోటారు మరమ్మతులు

**వరద నష్టం– యుద్ధప్రాతిపదికన తాగునీటి సరఫరా పునరుద్ధరణ:**

i) 2024 ఆగస్టు- సెప్టెంబర్ మధ్య కాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో వరదలు సంభవించి 21 జిల్లాల్లోని 6022 ఆవాసాలకు తాగునీటి మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం వాటిల్లింది, తాగునీటి సరఫరాపై ప్రభావం పడింది.

ii) వరదలలో ప్రధానంగా జరిగిన నష్టాలు

a) దెబ్బతిన్న పైప్ లైన్ : 11340 మీటర్లు ( 11.340 కిమీ )

b) పంపు సెట్ లు/ఎలక్ట్రికల్ ఎక్విప్మెంట్లు దెబ్బతిన్న ప్రాంతాలు: 12

iii) చాలా చోట్ల వాగు, నాలా ప్రాంతాలలో తాగునీటి పైపులైన్ / పైపులైన్ కు మద్దతు ఇచ్చే కాంక్రీట్ దిమ్మెలు కొట్టుకుపోయాయి. అలాగే కొన్ని పంపింగ్ స్టేషన్లు/ ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్లు/ వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్లు వరద నీటిలో మునిగిపోయాయి.

iv) యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో సమాయత్తపరచి యుద్ధప్రాతిపదికన తక్షణ చర్యలు చేపట్టడం వలన , అనేక ప్రభావిత జనావాసాల్లో మంచినీటి సరఫరాను 2-3 రోజుల్లోనే పునరుద్ధరించడమైనది.

'గ్రామ మంచినీటి సహాయకుడు' శిక్షణా కార్యక్రమం :

i) ప్రతి గ్రామపంచాయతీలోని వాటర్ మ్యాన్ లేదా ఒక స్థానిక వ్యక్తిని 'గ్రామ మంచినీటి సహాయకుడు'గా గుర్తించి, మండల స్థాయిలో 4 రోజుల పాటు చేతిపంపు మరమ్మతులు, సింగిల్ ఫేజ్/త్రీ ఫేజ్ మోటారు మరమ్మతులు, పైపులైన్ మరియు గృహ కుళాయి కనెక్షన్ లీకేజీ మరమ్మతులు మరియు నీటి నాణ్యతపై శిక్షణ, అవగాహన కల్పించడమైనది.

ii) ఈ శిక్షణ వాటర్ మ్యాన్/స్థానిక వ్యక్తులకు సమగ్ర నైపుణ్యాలను అందిస్తాయి మరియు ఈ గ్రామ మంచినీటి సహాయకులు తమ తమ గ్రామాల్లోని మంచినీటి సదుపాయాల నిర్వహణతో సహా చిన్న చిన్న మరమ్మతులు చేపట్టగలుగుతారు. తద్వారా గ్రామీణ నీటి సరఫరా నిరాటంకంగా జరుగుతుందనడంలో సందేహం లేదు.





మహబూబ్ నగర్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా

కొత్త పనులకు పరిపాలనాపరమైన అనుమతి మంజూరు : కింది పనులకు రూ.298.92 కోట్లు మంజూరయ్యాయి.

i) జగిత్యాల, మధిర నియోజకవర్గాల్లో (8) పాత సీపీడబ్ల్యూఎస్ పథకాల పునరుద్ధరణకు రూ.25.52 కోట్లు మంజూరు.

ii) ఉట్నూర్ గిరిజన ప్రాంతాల్లోని 975 ఆవాసాలకు నిరంతరాయంగా తాగునీరు అందించేందుకు ఆదిలాబాద్ జిల్లాకు రూ.60 కోట్లు మంజూరు.

iii) జనగామ, గజ్వేల్, మేడ్చల్, ఆలేరు, భువనగిరి సెగ్మెంట్ల పనులు పూర్తి చేయడానికి రూ.210 కోట్లు మంజూరు.

iv) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లోని పునరావాస కాలనీలకు తాగునీటి సరఫరాకు రూ.3.40 కోట్లు మంజూరు.

## గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్)) గత సంవత్సరంలో సాధించిన విజయాలు

గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (SERP)) అనేది తెలంగాణా ప్రభుత్వంలోని గ్రామీణాభివృద్ధి శాఖ యొక్క స్వయంప్రతిపత్త సంస్థ మరియు తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో తన కార్యక్రమాలను విస్తరించడానికి 2000 సంవత్సరంలో పబ్లిక్ సొసైటీస్ చట్టం కింద నమోదు చేయబడింది. స్వయం సహాయక సంస్థల సాధికారితద్వారావెనుకబడిన కమ్యూనిటీలు, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు మానసిక అడ్డంకులను అధిగమించడానికి తోడ్పడుతుంది. వారు మెరుగైన నైపుణ్యాల ద్వారా అధిక ఉత్పాదకతను మరియు ఆస్తినిసాధిస్తారు. లాభదాయకమైన కార్యక్రమాల ను చేపట్టడం, వనరులను పూర్తి సామర్థ్యంతో ఉపయోగించుకుంటారు. SERP యొక్క లక్ష్యం ఏమిటంటే, వెనుకబడిన సంఘాలలో మార్పు కోసం అవకాశాలను అందుకునేలా చేయడం మరియు సమిష్టి చర్యల ద్వారా కావలసిన మార్పును తీసుకురావడం.

32 గ్రామీణ జిల్లాల్లో గ్రామీణ పేద మహిళల సామాజిక సమీకరణను సులభతరం చేయడానికి SERP ఒక సహాయక నిర్మాణాన్ని కలిగి ఉంది.ఇది మహిళలు స్వయం-సహాయ సంఘాలను ((SHGs) మరియు వారి సమాఖ్యల నిర్మించడం మరియు పటిష్ట పరచడం ద్వారా పని చేస్తుంది. SERP పేదల కోసం బలమైన /

స్థిరమైన సంస్థలను నిర్మించడం, ఆర్థికంగా ఎదిగేలా వాణిజ్య బ్యాంకుల ద్వారా వనరులను పెంచడం, జీవనోపాధి విలువ గొలుసు, స్థిరమైన మరియు వైవిధ్యభరితమైన జీవనోపాధి, మానవ అభివృద్ధి విలువ గొలుసు మరియు సామాజిక భద్రత పొందేలా చేయడంపై దృష్టి సారించడం ద్వారా సమగ్ర పేదరిక నిర్మూలన వ్యూహంపై పనిచేస్తుంది.

ప్రస్తుతం,4.37 లక్షల స్వయం సహాయక సంఘాలలో 46.61 లక్షల సంఘ సభ్యులతో (ఎస్‌హెచ్‌జి)18,000 గ్రామ సంఘాలు, 553 మండల సమాఖ్యలు (ఎంఎస్‌లు) మరియు 32 జిల్లా సమాఖ్యలు (జెడ్ఎస్‌లు)గా ఏర్పడి ఉన్నారు. ఈ కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్స్ CBOs ఆర్థికంగా బలోపేతమవ్వడానికి ప్రోత్సహించడంలో, భూ–ఆధారిత జీవనోపాధి, నైపుణ్యాల శిక్షణ, జీవనోపాధికి మద్దతు, ప్రభుత్వ కార్యక్రమాలకు పొందటం మరియు ఆరోగ్యం మరియు విద్య ఫలితాలను మెరుగుపర్చుకునేలా పనిచేస్తున్నాయి.

గత ఒక సంవత్సరంలో SERP సాధించిన విజయాల జాబితా:

**ఎ) ఇందిరా మహిళా శక్తి భవనాలు**

మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం 22 జిల్లా సమాఖ్యలకు రూ.110 కోట్లతో 22 ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మించాలని నిర్ణయించింది. 15,000 చదరపు అడుగుల విస్తీర్ణంలోఈ భవనాలను 2 అంతస్తులలో Smart, Pro active, Efficient and Effective Delivery (SPEED)






ద్వారా పూర్తి చేయాలి. ఈ భవనం ZS సమావేశాలు, SHG ఉత్పత్తుల మార్కెటింగ్, శిక్షణా కేంద్రం, సాధారణ వర్క్ షెడ్, ప్రదర్శనలనిర్వహణ, SARAS మేళాలు మరియు ఇతర జీవనోపాధి/ఆర్థిక

కార్యకలాపాల కోసం ఉపయోగించబడుతుంది. దీనికి సంబంధించి, తెలంగాణ ప్రభుత్వం 16 నవంబర్ 2024న G.O.Rt.No.734 ని జారీ చేసింది. జిల్లా కలెక్టర్లు తమ జిల్లాలలోని జిల్లా సమాఖ్యలకు 1 ఎకరం కేటాయించారు. ప్రతి భవనానికి ప్రతిపాదించిన మొత్తం నిధులు రూ. 5.00 కోట్లు. భవనాలకు పునాది 19 నవంబర్ 2024న వేయబడింది.

**బి) మహిళా సంఘ సభ్యులైన టైలర్స్ ద్వారా యూనిఫారమ్ కుట్టించడం**

తెలంగాణ ప్రభుత్వం SGH మహిళా టైలర్లకు స్కూల్ యూనిఫాం కుట్టు కార్యకలాపాలను అప్పగించింది. ఈ కార్యక్రమం మహిళా స్వయం-సహాయ సంఘ (SHGs) సభ్యులకు నైపుణ్యాభివృద్ధి, పరికరాలు మరియు మార్కెట్ అనుసంధానాలను అందించడం ద్వారా వారికిస్థిరమైన ఆదాయాన్ని పెంచుకోవడానికి అవకాశం ఇస్తుంది.



సమర్థత మరియు స్థిరత్వాన్ని నిర్ధారించడానికి "హబ్ & స్పోక్" మోడల్ పరిచయం చేయబడింది. జిల్లా స్థాయిలో, జిల్లా సమాఖ్య కేంద్రాలు హబ్‌లుగా పనిచేశాయి, పాఠశాల విద్యా శాఖ నుండి పెద్దమొత్తంలో పొందిన వస్త్రాన్ని మండల కేంద్రాల వారిగా పంపారు. మండలాలలో కటింగ్ టేబుల్స్, కుట్టు మిషన్లు మరియు స్కూల్-నిర్దిష్ట యూనిఫాం కిట్‌లను సిద్ధం చేయడానికి ఇస్త్రీ సౌకర్యాలు ఉన్నాయి. మహిళా శక్తి కుట్టు సెంటర్లలో లేదా వారి ఇళ్లలో SHG మహిళా టైలర్లు యూనిఫాంలను కుట్టారు. పూర్తి చేసిన యూనిఫాంలను మండల విద్యాశాఖాధికారులకు అందించడానికి ముందు బటన్ కుట్టడం మరియు ఇస్త్రీ చేయడం వంటి తుది ప్రక్రియల కోసం హబ్‌లకు తిరిగి పంపించారు.

చరిత్రలో మొట్టమొదటిసారిగా, సుమారు 29 లక్షల యూనిఫాంలు కుట్టి ప్రభుత్వ పాఠశాలలు మరియు ఇతర సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని విద్యాసంస్థల విద్యార్థులకు పంపిణీ చేయబడ్డాయి. గత సంవత్సరాలలో వున్న రూ. 50/- కుట్టు ఛార్జీలను రూ. 75/-గా పెంచి నిర్ణయించారు.





**సి) ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటుకు చొరవ**

మహిళా సంఘాల పారిశ్రామికవేత్తలకు మద్దతు ఇవ్వడానికి మరియు ప్రోత్సహించడానికి తెలంగాణ ప్రభుత్వం మహిళా శక్తి పాలసీ క్రింద శిల్పారామం, మాదాపూర్, హైదరాబాద్‌లో 106 షాపింగ్ కాంప్లెక్స్‌ను కేటాయించింది. వ్యూహాత్మకంగా IT హబ్‌కు సమీపంలో ఉన్న ఈ కాంప్లెక్స్ గ్రామీణ ఉత్పత్తిదారులను పట్టణ మరియు అంతర్జాతీయ కస్టమర్‌లతో అనుసంధానించడం ద్వారా అద్భుతమైన మార్కెటింగ్ అవకాశాలను అందిస్తుంది.

శిల్పారామంలోని నైట్ బజార్‌లోని ఈ దుకాణాలను 9 కోట్ల వ్యయంతో పునర్నిర్మిస్తున్నారు మరియు వీటిని డిసెంబర్ 5, 2024న ప్రారంభిస్తారు.

అన్ని మహిళా సంఘాలకు సమానమైన ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తులను ప్రదర్శించడానికి మరియు పట్టణ వినియోగదారుల ప్రాధాన్యతలను బహిర్గతం చేయడానికి ఒక వేదికను అందించడానికి ఈ దుకాణాలను రొటేషన్ ప్రాతిపదికన కేటాయించబడతాయి. ఈ కాంప్లెక్స్‌లో హస్తకళలు మరియు చేనేతలను ప్రోత్సహించే ప్రభుత్వ సంస్థలు, ఫుడ్ కోర్ట్ మరియు స్టాల్స్ కూడా ఉంటాయి. పండుగలు మరియు మేళాలు వంటి క్రమమైన కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకుని విభిన్న ప్రేక్షకులను ఆకర్షిస్తాయి. ఈ చొరవ గ్రామీణ ఉత్పత్తిదారులు మరియు పట్టణ వినియోగదారుల మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది, SHG మహిళలు తమ ఉత్పత్తులకు సరసమైన ధరలను పొందేందుకు వీలు కల్పిస్తుంది. గృహ ఆదాయాలను పెంపొందించడంతో పాటు, ఇది విశ్వాసం, వ్యవస్థాపక నైపుణ్యాలు మరియు ఆర్థిక పర్యావరణ వ్యవస్థలో మహిళల క్రియాశీల భాగస్వామ్యాన్ని పెంచుతుంది. అదనంగా, ఇది స్థానిక హస్తకళలు మరియు సంప్రదాయాలను సంరక్షించడంలో సహాయపడుతుంది, గ్రామీణ వర్గాలలో సానుకూల ప్రభావాన్ని సృష్టిస్తుంది.






### డి) బ్యాంక్ లింక్

SHG బ్యాంక్ లింకేజీ యొక్క లక్ష్యం వెనుకబడిన సమూహాలు మరియు వర్గాలతో సహా పేదలు వారి జీవనోపాధిని మెరుగుపరచడానికి బ్యాంకుల నుండి సంస్థాగత రుణ సదుపాయాన్ని సజావుగా పొందేందుకు వీలు కల్పించడం.

i) 2023-24వార్షిక సంవత్సరంలో SHG బ్యాంక్ అనుసంధానం గరిష్ట స్థాయికి చేరుకుంది. బ్యాంకులు 2,65,213 స్వయం సహాయక సంఘాలకు 15,453.19 కోట్ల రుణాలు అందించాయి.

ii) 2024-25వార్షిక సంవత్సరంలో 20,000.39 లక్ష్యం ప్రకారం, రాష్ట్రంలోని బ్యాంకులు 1,75,820 SHGలకు 12,070.89 కోట్లను పంపిణీ చేశాయి (ఇది వార్షిక లక్ష్యంలో 60%).

డిసెంబర్ 2023లో ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఇప్పటి వరకు రూ. 21,466.00కోట్ల బ్యాంకు రుణాలు స్వయం సహాయక సంఘాలకు ఇప్పించబడ్డాయి.






### ఇ) మైక్రో ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్సింగ్

గత ఏడాదిలో రూ. 3,644 కోట్లు2,01,857 మైక్రో ఎంటర్‌ప్రైజెస్ ఫైనాన్సింగ్ మద్దతు పొందాయి






### ఎఫ్) ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు

గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని ఎస్‌హెచ్‌జి మహిళలకు సాధికారత కల్పించడంలో సమాజ ఆధారిత క్యాంటీన్‌లను ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ క్యాంటీన్‌లు పూర్తిగా మహిళల యాజమాన్యంలో ఉంటాయి మరియు నిర్వహించబడతాయి, ఇక్కడ వివిధ సంస్థలను సందర్శించే వారికి నాణ్యమైన, పరిశుభ్రమైన మరియు రుచికరమైన ఇంటి తరహా భోజనం అందించబడుతుంది. సచివాలయం, కలెక్టరేట్‌లు (IDOC), రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు, కోర్టులు, కళాశాలలు, ఆసుపత్రులు, దేవాలయాలు %డ%పర్యాటక ప్రదేశాలు, పారిశ్రామిక ఉద్యానవనాలు, మొదలైన ప్రదేశాలలో ఉంటాయి. SHG సభ్యులకు స్థానిక అభిరుచులు, ఆహార అవసరాలు మరియు ప్రాధాన్యతలపై లోతైన అవగాహనను ఇస్తుంది.

ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లు మరియు టూరిస్ట్ హాట్‌స్పాట్‌లలో 36 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లను SHG గ్రూపులు నిర్వహిస్తున్నాయి. ఏడాది చివరి నాటికి మొత్తం 150 క్యాంటీన్లను ప్రారంభించనున్నారు.






**జి) సౌర విద్యుత్ ప్లాంట్లు**

ఇందిరా మహిళా శక్తి పథకం కింద, సంఘ మహిళలు అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్‌లలోకి పనిచేస్తారు. సంఘాలు లేదా వాటి సమాఖ్యల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సోలార్ పవర్ ప్లాంట్ల SERP, TGREDCO, TGSPDCL మరియు TGNPDCL మధ్య 19 నవంబర్ 2024న ఒక MoU కుదుర్చుకుంది.

సోలార్ ప్లాంట్ల ఏర్పాటులో సంఘాలు మరియు గ్రామ సంఘాల ఏకీకరణ మహిళలకు ఆర్థిక సాధికారతను పెంపొందిస్తుంది, దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వాన్ని సృష్టిస్తుంది మరియు రాష్ట్ర ఎనర్జీ మరియు పర్యావరణ లక్ష్యాలకు మద్దతు ఇస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా, తెలంగాణ 4,000 మెగావాట్ల సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని, ఇంధన భద్రత, జీవనోపాధిని మెరుగుపరచడం మరియు 2030 నాటికి భారతదేశం యొక్క నాన్–ఫాసిల్ ఇంధన లక్ష్యాలకు దోహదపడాలని భావిస్తోంది.



హెచ్) SHG మహిళలకు RTC బస్సులు

ఇందిరా మహిళా శక్తి పథకం కింద సంఘాల మహిళలు త్వరలో ఆర్టీసీ బస్సులను సొంతం చేసుకోనున్నారు. మండల మహిళా సమాఖ్యలు TGRTCకి అద్దెకు బస్సులను కొనుగోలు చేసేందుకు వీలుగా సెర్ప్ కొత్త పథకాన్ని ప్రవేశపెడుతోంది. గ్రామీణ రవాణాను మెరుగుపరచడం మరియు SHG సభ్యులకు ఆదాయ అవకాశాలను సృష్టించడం ఈ పథకం యొక్క లక్ష్యం. SERP మరియు TGRTC మధ్య నవంబర్ 19, 2024న ఒక అవగాహన ఒప్పందం కుదిరింది.

## స్త్రీనిధి క్రెడిట్ కో–ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్

09 డిసెంబర్ 2023 నుండి 28 నవంబర్ 2024 నాటికి సాధించిన ప్రగతి

రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు తక్కువ వడ్డీకి ఋణాలు మరియు ఇతర ఆర్థిక సేవలను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వము మరియు అన్ని మండల మరియు పట్టణ సమాఖ్యలు ఉమ్మడిగా స్త్రీనిధి క్రెడిట్ కో–ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ను ఏర్పాటు చేయడమైనది. 9 డిసెంబర్ 2023 నుండి 28 నవంబర్ 2024 వరకు, స్త్రీనిధి వివిధ అంశాలలో సాధించిన ప్రగతి వివరాలు ఈ క్రింది విధంగా పేర్కొనడమైనది:

1. ఋణ వితరణ:64,339 సంఘాలలోని 2,22,429 సభ్యులకు రూ.2022 కోట్ల (రూపాయలు రెండు వేల ఇరువది రెండు కోట్లు) ఋణ వితరణ చేయడమైనది.



2. మహిళా శక్తి పథకం క్రింద ఋణాలు:మహిళా శక్తి పథకం లో భాగంగా స్త్రీనిధి వివిధ ప్రత్యేక జీవనోపాదులకు అందించిన ఋణాలు:

a) పాడి పశువుల కొనుగోలు కొరకు ఋణాలు:1012 సంఘ మహిళలకు రూ.9.44 కోట్లు ఋణాలు ఇవ్వడమైనది.



b) పెరటి కోళ్ల పెంపకం:1398 సంఘ సభ్యులకు రూ.3.04 కోట్ల వరకు ఋణాలు ఇవ్వడమైనది.

c). మదర్ బర్డ్స్ పౌల్ట్రీ యూనిట్లు: ఇందుకు గాను63 సంఘ సభ్యులకు ఇచ్చిన ఋణాలు రూ.1.89 కోట్లు.



d). సోలార్ రూఫ్ టాప్స్ కోసం ఋణాలు: 64 మంది సంఘ సభ్యులకు రూ.1.00 కోట్ల మేరకు సోలార్ రూఫ్ టాప్‌ల నెట్ మీటరింగ్ సిస్టమ్ కింద ఏర్పాటుకు ఋణాలు ఇవ్వడం జరిగినది.

e). ఆదాయాభివృద్ధి జీవనోపాదులకు రుణాలు: స్త్రీనిధి వివిధ ఆదాయాభివృద్ధి జీవనోపాధులను చేపట్టడం కొరకు 2,15,446 సంఘ మహిళలకు అందించిన ఋణ మొత్తము రూ.1993 కోట్లు.









f). **ఋణ భీమా మరియు ప్రమద భీమా అమలు:**

స్త్రీనిధి రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం ఋణ భీమా మరియు ప్రమాద భీమా అనే రెండు పథకాలను అమలు చేస్తోంది. ఇప్పటి వరకు,

a) రుణ భీమా నిమిత్తము వచ్చిన క్లైయిమ్ ల సంఖ్య 2276 మరియు ఇందుకు గాను క్లైయిమ్ చేసిన మొత్తము రూ. 20. 24 కోట్లు.

b) ప్రమాద భీమా నిమిత్తము వచ్చిన క్లైయిమ్ ల సంఖ్య 192 మరియు ఇందుకు గాను క్లైయిమ్ చేసిన మొత్తము రూ. 19. 15 కోట్లు.

పై క్లైయిమ్ లు అన్నియు త్వరలో చెల్లించబడుతాయి.

3. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కింద పునరావాసం పొందిన సభ్యులకు ఋణాలు:ఇప్పటి వరకు, 150 మంది సభ్యులకు వారి జీవనోపాదుల నిమిత్తము రూ. 3. 00 కోట్ల వరకు ఋణాలు అందించుటకు నిర్ణయించడమైనది. అందులో రూ. 2. 10 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో అందిస్తారు.

## తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ (టి.జి.ఐ.ఆర్.డి)

తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి ప్రజా ప్రతినిధులకు మరియు అధికారులకు శిక్షణ ఇవ్వడం కొరకు ఏర్పడిన రాష్ట్ర స్థాయి అత్యున్నత సంస్థ. ఈ సంస్థ ఏప్రిల్ 1954 సం॥ములో స్థాపించబడినది. ఈ సంస్థ 12 కేంద్రముల ద్వారా వివిధ విషయములపై శిక్షణ ఇవ్వడము జరుగుచున్నది.





గత సం॥ము అనగా డిసెంబర్ 2023 నుండి నవంబర్ 2024 వరకు సి.ఇ.ఓ, జిల్లా ప్రజా పరిషత్, డి.పి.ఓ, యం.పి.డి.ఓలు, యం.పి.ఓలు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, ఆయూష్ డాక్టర్లు, పంచాయతీ రాజ్ ఇంజనీర్లు (యం.బి), ఎస్.హెచ్.జి సభ్యులు మరియు యన్.జి.ఓ (13275 శిక్షణార్థులు) మొ॥లగు వారికి శిక్షణ ఇవ్వడం జరిగింది.

ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఒడిస్సా నుండి ప్రజా ప్రతినిధులు, అధికారులు క్షేత్ర సందర్శన నిమిత్తము తెలంగాణా రాష్ట్రమునకు హాజరై వివిధ సంక్షేమ పథకములు మరియు ఆదర్శ గ్రామాలను సందర్శించడం జరిగినది.



## స్వామి రామానంద తీర్థ గ్రామీణసంసథ (SRTRI)

స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ (SRTRI) 1995లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా G.O.Ms.No.28/Edn.(UE II-I) Department ప్రకారం స్థాపంచబడింది. (తేదీ 06.01.1996). ఈ సంస్థను భారత మాజీ ప్రధాన మంత్రి శ్రీ పి.వి. నర్సింహారావు గారు, శ్రీ కృష్ణకాంత్ గారు (అప్పటి రాష్ట్ర గవర్నర్) మరియు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు (అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి) ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సంస్థను స్థాపించడంలో ముఖ్యఉద్దేశం జాతీయ విద్యా విధానం (NPE)లో ప్రస్తుతం ఆలోచనల ఆధారంగా రాష్ట్రంలోని గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహంచడం.తర్వాత ఈ సంస్థను విద్యా శాఖ నండి





పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు G.O.Ms.No.313/Gen./Admn.(AR&T.1)Department, dt.04.08.1998 బదలీ చేయడం జరిగింది. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వంలో పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి విభాగం పరిధిలో కొనసాగుతుంది. SRTRI క్యాంపస్ 100 ఎకరాలో విస్తరించి ఉంది, 1,75,000 చ.అ.లో ఆధునిక నిర్మాణాలు, సరికొత్త ప్రయోగశాలలు, వర్క్ షాపులు, తరగతి గదులు, కంప్యూటర్ సౌకర్యాలు, మరియు క్షేత్రస్థాయిలో నైపుణ్య శిక్షణ కోసం కావాల్సిన అన్ని వసతులతో కూడుకుంది. 350 మంది విద్యార్థులకు హాస్టల్ వి హాస్ల్ వసతి కల్పపంచబడింద్ధ.



ఈ సంస్థ గ్రామీణ నిరుద్యోగ యువతకు వ్యాపార అవసరాలను అనుగుణంగా, ఉపాధి ఆధారితమరియు స్వల్పకాలవ్యవధిలో నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను అందించడంలో ప్రత్యేక స్థానం సంపాదించింది. ప్రస్తుతం 17 రకాల స్వల్పకాలిక నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఈ సంస్థ, వస్త్ర, ఆటోమోటివ్, ఎలక్ట్రికల్ (పవర్), ఎలక్ట్రానిక్స్, బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (BFSI), IT&ITeS, మరియు ఔత్సాహికత అభివృద్ధి వంటి రంగాల్లో అనేక రకాల శిక్షణ కార్యక్రమాలను అందిస్తుంది.

డిడీయూ–జీకేవై కింద క్యాంపస్‌లో అందించబడుతున్న కోర్సులు:

| క్ర. స. | రంగం | కోర్సు కోడ్ | కోర్సు పేరు (సెక్టర్ స్కిల్ కౌన్సిల్ ప్రకారం) | వ్యవధి (గంటలు) |
|---|---|---|---|---|
| 1 | BFSI | BSC/Q8103 | అకౌంట్స్ అసిస్టెంట్ | 624 |
| 2 | IT-ITeS | SSC/Q2212 | డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ | 667 |
| 3 | ఎలక్ట్రానిక్స్ | ELE/Q4601 | ఫీల్డ్ టెక్నిషియన్ కంప్యూటింగ్ అండ్ పరికరాలు | 624 |
| 4 | ఎలక్ట్రానిక్స్ | ELE/Q5901 | సోలార్ ప్యానెల్ ఇన్‌స్టాలేషన్ టెక్నిషియన్ | 748 |
| 5 | ఆటోమోటివ్ | ASC/Q1411 | 2 వీలర్ సర్వీస్ టెక్నిషియన్ | 632 |
| 6 | పవర్ | PSS/Q6001 | డొమెస్టిక్ ఎలక్ట్రిషియన్ సొల్యూషన్స్ | 957 |
| 7 | ఎలక్ట్రానిక్స్ | ELE/Q8104 | మొబైల్ ఫోన్ హార్డ్‌వేర్ రిపేర్ టెక్నిషియన్ | 791 |







**ప్రాంతీయ విస్తరణకేంద్రాలలో నైపుణ్య శిక్షణ:**

ఈ నైపుణ్య శిక్షణా కార్యక్రమాలలో కొన్నింటిని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విస్తరణ మోడ్‌లో అందిస్తున్నారు, దీనిలో స్థానిక సంస్థలతో భాగస్వామ్యం ఉంది. వీటిలో ఎన్జీఓలు, ప్రభుత్వ సంస్థలు, కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్స్ (CBOs), మరియు దాతలు ఉంటారు. ఈ విస్తరణ కార్యక్రమాల ద్వారా స్థానిక నిరుద్యోగ యువత మరియు మహిళలకు స్థానికంగా ఆర్థికంగా సుస్థిరంగా ఉండగలిగే వృత్తులపై శిక్షణను అందిస్తున్నారు. ఈ శిక్షణలో ప్రాధాన్యం స్వయం ఉపాధి అభివృద్ధికి ఉంటుంది.

ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 39ఈ విధమైన విస్తరణ శిక్షణా కార్యక్రమాలు నడుస్తున్నాయి. ప్రతి సంవత్సరం సుమారు 2000 మందికి ఈ శిక్షణలు అందించబడుతూ, వారిని సాఫల్యవంతమైన స్వయం ఉపాధి కోసం సంసిద్ధం చేయడం జరుగుతోంది.

ఎక్స్టెన్షన్ సెంటర్లలో అందించబడిన కోర్సుల జాబితా

| స.No | కోర్సు పేరు | వ్యవధి | కనిష్ఠ అర్హత |
|---|---|---|---|
| 1 | ఎం స్ ఆఫీస్&ఇంటర్నెట్ | ౨ నెలలు | ఇంటర్ పాస్ / ఫెయిల్ |
| ౨ | ఎలక్ట్రిషియన్ ట్రేడ్ | 3 నెలలు | SSC పాస్ / ఫెయిల్ |
| 3 | మొబైల్ ఫోన్ రిపేరింగ్ | ౨ నెలలు | SSC పాస్ / ఫెయిల్ |
| 4 | గార్మెంట్ తయారీ&ఎంబ్రాయిడరీ | 3 నెలలు | ౭వ తరగతి |
| 5 | జర్దోజీ&ఆరి పనులు | 3నెలలు | ౭వ తరగతి |
| 6 | క్విల్ట్ బ్యాగ్స్&డిజైనర్ యాక్ససరీస్ | 3నెలలు | ౭వ తరగతి |





ఈ కోర్సులు విద్యార్థులకుప్రాక్టికల్ నైపుణ్యాలను అందించడానికి డిజైన్ చేయబడ్డాయి, ఇవి ప్రత్యక్షంగా స్థానిక ఉద్యోగ మార్కెట్‌కు అనువైనవి,విద్యార్థులకుఉద్యోగాలు పొందడానికి లేదా తమ స్వంత చిన్న వ్యాపారాలు ప్రారంభించడానికి వీలుపడతాయి, తద్వారా వారి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని మెరుగుపరుస్తాయి.

**7 డిసెంబర్ 2023 నుండి 11 నవంబర్ 2024 వరకు సాధించిన విజయాలు**

స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ (SRTRI) సంస్థ అనేక సంవత్సరాలుగా గ్రామీణ సమాజానికి సేవలందిస్తూ, ఆర్థికంగా బలహీనమైన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అందిస్తోంది. ఈ సంస్థకు శిక్షణలను అందించడంలో మంచి నైపుణ్యం మరియు నేర్పు కలిగి ఉంది. అదేవిధంగా వృత్తిపరమైన శిక్షణలను గ్రామీణ యువతకు ఉపాధి పొందటానికి అవసరమైన నైపుణ్యాలను అందించి, వారిని సాధికారత వైపుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తోంది

| S.No | క్యాంపస్‌లో శిక్షణ పొందిన వారు | ఎక్స్టెన్షన్‌లో శిక్షణ పొందిన వారు | మొత్తం శిక్షణ పొందిన వారు | వేతనం స్వయం ఉపాధి / | సక్సెస్ శాతం |
|---|---|---|---|---|---|
| 1 | 918 | 1930 | 2848 | 2086 | 73.25% |

Success story of Mr.Bhukya Sandeep

భుక్య సందీప్, గుండ్య గారి కుమారుడు, కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని బంజేపల్లి తండా నుండి వచ్చారు. ఆయన షెడ్యూల్డ్ ట్రైబ్ కు చెందినవారు. తండ్రి చిన్న రైతు, తల్లి వ్యవసాయ కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ ఉండేవారు సందీప్ బీ.కాం డిగ్రీని పూర్తి చేసి, కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపర్చాలని కలలు కనేవారు.


NSPIRA

LETTER OF APPOINTMENT

Dear BHUKYA SANDEEP

ACCOUNTANT

Schedule "A."

Ramesh Babu P
Head HR

I BHUKYA SANDEEP



ప్రయోజనకరమైన నైపుణ్యాలు పొందడానికి, ఆయన స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ (SRTRI) లో ప్రత్యేకంగా రూపొందించిన అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ మరియు ట్యాలీ సాఫ్ట్‌వేర్ కోర్సులో చేరారు. ఇది ఆర్థికంగా వెనుకబడిన గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రభుత్వ మద్దతుతో నడిచే సంస్థ. కోర్సు విజయవంతంగా పూర్తిచేసిన తరువాత, సందీప్ NSPIRA మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ లో అకౌంటెంట్ గా ఉద్యోగం పొందారు, ఇప్పుడు నెలకు రూ. 21,000 జీతం సంపాదిస్తున్నారు.

ఈ విజయంతో ఆయన కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం వచ్చింది. సందీప్ విజయగాధ SRTRI వంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ యువతను ఆర్థిక సవాళ్లను అధిగమించి, స్థిరమైన వృత్తి జీవితాలను నిర్మించేందుకు ఎలా ప్రోత్సహిస్తున్నాయో చాటి చెబుతోంది.

Success story of Ms.Chintakindi Kalyani

చింతకింది కళ్యాణి గారు, యాదయ్య గారి కుమార్తె, భువనగిరి జిల్లాలోని చాడ గ్రామానికి చెందినవారు. ఆమె SC కులానికి చెందిన మహిళ. ఆమె కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటోంది. తండ్రి చిన్న రైతు కాగా, తల్లి వ్యవసాయ కూలీగా పని చేస్తున్నారు. కుటుంబ పరిస్థితిని మెరుగుపరచాలనే సంకల్పంతో కళ్యాణి బీ.కాం డిగ్రీని పూర్తిచేసి, స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ (SRTRI) లో ప్రత్యేకంగా రూపొందించిన అకౌంట్స్ మరియు ట్యాలీ కోర్సులో చేరారు. ఈ ప్రభుత్వ మద్దతుతో నడిచే సంస్థ గ్రామీణ యువతకు అవసరమైన నైపుణ్యాలను అందిస్తూ, ఉపాధి అవకాశాలను




NSPIRA

LETTER OF APPOINTMENT

Dear CHINTHAKINDI KALYANI

Nspira Management Services Pvt. Ltd as a ACCOUNTANT effective from 22-May-2024

Schedule "A."

Ramesh Babu P
Head HR

I CHINTHAKINDI KALYANI acknowledge that I have read, understood and accept this Appointment and the terms and conditions contained in the attached Schedule(s), and agree to be bound by the terms and conditions of employment as outlined therein.

పెంచేలా శిక్షణను అందిస్తోంది.

SRTRI లో శిక్షణ పూర్తి చేసిన తర్వాత, కళ్యాణి ఎన్ఎస్పైరా మేనేజ్మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ లో అకౌంటెంట్ గా ఉద్యోగం పొందారు, ఇప్పుడు ఆమెకు నెలకు రూ. 21,000 జీతం లభిస్తోంది. ఈ అవకాశంతో ఆమె కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం లభించింది. కళ్యాణి విజయగాథ SRTRI వంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ, ఆర్థికపరంగా వెనుకబడిన వర్గాలకు చెందిన యువతను, ముఖ్యంగా మహిళలను, ఆర్థిక స్వావలంబన సాధించి కుటుంబాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా ఎలా ప్రేరేపిస్తున్నాయో తెలియజేస్తోంది.

## సామాజిక తనిఖీ జవాబుదారీతనం మరియు పారదర్శికత సంస్థ

సామాజిక తనిఖీ అనేది ప్రజాస్వామ్య ప్రక్రియ, ఇది కమ్యూనిటీలు తమ ప్రాంతంలోని పబ్లిక్ ప్రోగ్రామ్లను మూల్యాంకనం చేయడానికి అనుమతించడం ద్వారా ప్రభుత్వ జవాబుదారీతనాన్ని నిర్ధారిస్తుంది. ఖర్చులను సమీక్షించడంతో పాటు, ఇది సమానత్వత మరియు నాణ్యతను అంచనా వేస్తుంది, స్థానిక పథకాలను ప్రణాళిక చేయడం మరియు అమలు చేయడంలో పాల్గొనేందుకు కమ్యూనిటీలకు అధికారం ఇస్తుంది. ఈ విధానం పారదర్శకత మరియు ప్రజల ప్రమేయాన్ని బలోపేతం చేస్తుంది, ఏజెన్సీలను ప్రజలకు జవాబుదారీగా ఉండేలా చేస్తుంది.

మహాత్మా గాంధీ NREGA, 2005 సెక్షన్ 17 MGNREGS లో చేపట్టే అన్ని పనులకు సామాజిక తనిఖీలను తప్పనిసరి చేస్తుంది. రాష్ట్రంలోని మొత్తం 12769 GPలలో సామాజిక తనిఖీలను సులభతరం చేయడం ద్వారా SSAAT తెలంగాణ రాష్ట్రంలో 100% సామాజిక తనిఖీలను సాధించింది.

Status of Social Audit:

a) 2023-24లో (540) మండలాల్లోని అన్ని (12769) గ్రామ పంచాయతీలలో 100% సామాజిక తనిఖీలు పూర్తి చేయడం జరిగింది.

b) 2024-25లో ఇప్పటివరకు (6267) గ్రామ పంచాయతీలలో (283 మండలాలు) సామాజిక తనిఖీలు 52% సాధనతో పూర్తయ్యాయి.

పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి ప్రవేశపెట్టిన వినూత్న పద్ధతులు:

c) యూట్యూబ్ ఛానెల్: అన్ని మండలాల పబ్లిక్ హియరింగ్ వీడియోలను (Youtube) అప్లోడ్ చేయడం ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని మెరుగుపరచడానికి ఈ చానెల్ ని ప్రారంభించబడింది, ఇది నిర్ణయాలు తీసుకోవడంలో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంచుతుంది.

d) వాట్సాప్ ఛానల్: రాష్ట్రవ్యాప్తంగా సామజిక తనిఖీల కార్యక్రమాలు మరియు సమాచారం యొక్క రోజువారీ కార్యక్రమాల గురించి సమాచారాన్ని పంచుకోవడం జరుగుతుంది.

e) రోజువారీ నివేదిక: సామాజిక తనిఖీల యొక్క రోజువారీ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి రోజువారీ రిపోర్టింగ్ పద్ధతిని ప్రారంభించబడింది, తద్వారా ఎప్పటికప్పుడు సమస్యలు ఉన్నట్లయితే పరిష్కరించడం ద్వారా కార్యాచరణ ప్రణాళిక ప్రకారం అన్ని ఆడిట్‌లు సులభతరం చేయబడతాయి.



ఈ సమగ్ర విధానం తెలంగాణలో పారదర్శకత, జవాబుదారీతనం మరియు సమాజ సాధికారతకు SSAAT యొక్క నిబద్ధతను స్పష్టంగా చెబుతుంది. కఠినమైన సామాజిక తనిఖీలు మరియు వినూత్న పద్ధతులను అమలు చేయడం ద్వారా, SSAAT రాష్ట్రవ్యాప్తంగా భాగస్వామ్య పాలన మరియు ప్రజా జవాబుదారీ సూత్రాలను సమర్థిస్తూనే ఉంది.